# పత్రికా ప్రకటన

భారతదేశంలో అనుమతి లేని హెచ్.టి.ప్రత్తి (గ్లైఫోసేట్ కలుపు నివారణ మందును తట్టుకొనే రకములు) / రౌండప్ రెడి ప్రత్తి / రౌండప్ రెడి ఫ్లెక్స్ ప్రత్తి పేర్లు వాడుకలో ఉన్నవి. హెచ్.టి ప్రత్తి రకములను ఇంకా భారతదేశంలో జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ (GEAC) సాగు చేయడానికి అనుమతి మంజూరు చేయలేదు. ఇటీవలి కాలంలో ప్రత్తి పండించే రాష్ట్రాలలో అనుమతిలేని హెచ్.టి ప్రత్తి రకములను సాగు చేయుట గమనించడమైనది.

కావున హెచ్.టి ప్రత్తి విత్తనాలను అమ్మకము, అదే విధంగా సాగు చేయడం మరియు హెచ్.టి. ప్రత్తి విత్తనాలను ఉత్పత్తి చేయుట, విత్తన చట్టము 1966, విత్తన నియమావళి 1968, విత్తన (కంట్రోల్) ఆర్డర్ 1983, ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ చట్టము 1986 మరియు ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ రూల్స్ 1989 ప్రకారం నేరము. కావున అటువంటి వ్యక్తులపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొనబడును.

ఇందు మూలముగా శ్రీ.ఎస్.కె. పట్నాయక్, సెక్రటరీ, భారత ప్రభుత్వము, వ్యవసాయశాఖ, న్యూఢిల్లీ వారి D.O.Lr.No.13-134/2017-SD.IV ది.జనవరి 29, 2018 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించుట ఏమనగా హెచ్.టి కాటన్ ఉత్పత్తి చేయు పొలాలను, జిన్నింగ్ చేయు ప్రదేశాలను, అనుమానాస్పద విత్తన గోదాములను విరివిగా తనిఖీ చేసి, చట్టానికి వ్యతిరేకంగా సాగు చేసే వారిపైన IPC చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు పెట్టవలసినదిగా కోరియున్నారు.

కావున రాష్ట్రంలో విత్తన చట్టం ప్రకారం హెచ్.టి. ప్రత్తి విత్తనములను ఉత్పత్తి చేసిన, అమ్మకము చేసినవారిపైన మరియు సాగు చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకొనబడును.

ఇట్లు

శ్రీ.బి.రాజ్‌శేఖర్,

ప్రత్యేక ముఖ్య కార్యదర్శి,వ్యవసాయశాఖ,

ఆంధ్రప్రదేశ్, వెలగపూడి.